తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల | ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్ | మహబూబాబాద్

శనివారం 19 అక్టోబర్ 2024 | పేజీలు : 08



# నిబంధనలను పాతరేసి.. విధులను వదిలేసి..



- **ప్రైవేటు కార్యక్రమాల్లో యథేచ్ఛగా తిరుగుతున్న అధికారులు..**
- **జయశంకర్ జిల్లాలో అధికారుల తీరే వేరు..**
- **గాడితప్పుతున్న పాలన..**
- **తీసుకునేది ప్రభుత్వ జీతం.. హాజరయ్యేది ప్రైవేట్ ప్రారంభోత్సవాలకా..?**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రభుత్వ జీతం తీసుకుంటూ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ప్రభుత్వ అధికారులు నిబంధనలను పాతరేశారు.. విధులను వదిలేసి ప్రైవేటు కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అదే పనిగా తిరుగుతున్నారు.. జిల్లాస్థాయి అధికారులుగా ఉండి తమ శాఖను గాడిలో పెట్టి ప్రభుత్వపరంగా ఆయా శాఖను అభివృద్ధి పరచాల్సిన అధికారులు అవేమీ పట్టించుకోకుండా తాము ఖాళీగానే ఉన్నామనే సంకేతాలు ఇస్తూ, ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు హాజరవుతున్నారు.. ప్రభుత్వ కార్యాలయాల్లో పని దినాల్లో అందుబాటులో ఉండాల్సిన అధికారులు, విధులకు ఎగనామం పెట్టి బయటకు వెళ్లి ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొంటూ విమర్శల పాలవుతున్నారు.. తీసుకునేది ప్రభుత్వ జీతం.. హాజరయ్యేది ప్రైవేటు ప్రారంభోత్సవాలకా..? అంటూ పలువురు వ్యంగాస్త్రాలు సంధిస్తున్నారు.. గత కొంతకాలంగా అనేక చోట్ల ప్రైవేటు ప్రారంభోత్సవాలు, ఇతర కార్యక్రమాలకు జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు హాజరవుతుండడం విస్మయాన్ని కలిగిస్తుంది.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండి విధులను సక్రమంగా నిర్వహించాల్సిన అధికారులు ఎంచక్కా ప్రైవేటు కార్యక్రమాల్లో తిరుగుతూ నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు.. ఈ విషయంపై జిల్లాలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. జిల్లాలో పాలన గాడి తప్పిందని, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో స్థానిక అధికారులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు జిల్లాకేంద్రంలో గుప్పుమంటున్నాయి..

**ప్రైవేటు కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ శివారులో శుక్రవారం నిర్వహించిన ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జడ్పి సీఈవో, ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ లు పాల్గొన్నారు. శుక్రవారం రోజున ఎలాంటి సెలవు దినం లేకున్నా కార్యాలయాల్లో ఉండాల్సిన అధికారులు ఇలా ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యక్షమవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాల్సిన అధికారులు, ఆయా శాఖలను అప్రమత్తం చేసి సమస్యలపై దృష్టి సారించి మిగతా 2లో..

# ప్రపంచ శాంతి కోసం ఉపవాస దీక్షలు

- **మంత్రి సీతక్క**




**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** ప్రపంచ శాంతి కోసం 50 రోజుల ఉపవాస దీక్షలు బెల్లంపల్లిలో పాస్టర్ ప్రవీణ్ , సిస్టర్ షారోన్ ల ఆద్వర్యం లో నిర్వహించారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. గురువారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని కల్వరీ చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉపవాస ప్రార్థనల ముగింపు సభ కు మంత్రి ముఖ్యతిది గా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర మంత్రి సీతక్కకల్వరీ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ప్రవీణ్ బెల్లంపల్లి పట్టణంలో ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలతో కూడిన ఉపవాస దీక్షలు చేపట్టడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. కల్వరి మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో జరిగిన ఉపవాస దీక్షల ముగింపు సభలో రాష్ట్ర మంత్రి సీతక్క, అదిలాబాద్ ఎమ్మెల్యే దండే విఠల్, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి బెల్లంపల్లి కల్వరి మినిస్ట్రీస్ పాస్టర్ ప్రవీణ్ కుమార్, సిస్టర్ షారోన్ పుష్పగుచ్చాలు చేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల శాంతి కోసం బెల్లంపల్లి కేంద్రంగా 50 రోజుల ఉపవాస దీక్షలకు క్రైస్తవులు తండోపతండాలుగా తరలిరావడం జాతరను తలపిస్తుందన్నారు. బెల్లంపల్లి పట్టణానికి ఉపవాస దీక్షలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి లక్షలాదిగా క్రైస్తవులు తరలిరావడం గొప్ప విషయమని సీతక్క పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి అన్నారు. దాదాపు 12 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో జరుగుతున్న ఉపవాస దీక్షల ప్రార్థనలు కన్నుల పండువగా జరగడం అభినందనీయమన్నారు. ఒక మతం వారు అన్ని మతాలను గౌరవించే విధంగా గొప్ప సభ ముగింపు సభ అని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ ఈ ముగింపు సభలో పాస్టర్ ప్రవీణ్ చెప్పిన మాటలు ఎంతో గొప్పవన్నారు. ఏసుక్రీస్తు బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ఉపవాస దీక్షలు ప్రపంచ శాంతి కొరకు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. కల్వరి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రవీణ్, షారోన్ ఫౌండేషన్లు పేద ప్రజలకు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే వినోద్ కొనియాడారు. పాస్టర్ ప్రవీణ్ సిస్టర్ శారోన్ లు మాట్లాడుతూ ప్రపంచ సౌభాగ్యం కోసం అన్ని వర్గాల ప్రజల ను ఐక్యం చేసేందుకు గత 11 సంవత్సరాలు గా ఉపవాస ప్రార్థనలు చేపట్టడం జరిగిందన్నారు. కేవలం క్రైస్తవుల కొరకు చేపట్టిన ఉపవాస దీక్షలు కాదని మానవాళి మనుగడ కోసం చేపట్టిన ఉపవాస ప్రార్థనలు అన్నారు. ఉపవాస దీక్షల ముగింపు సభకు క్రైస్తవులు లక్షలాదిగా తరలి రావడం తో బెల్లంపల్లి పట్టణం ఒక ప్రత్యేకతను సంతరించు కుందన్నారు. క్రైస్తవులు ఏసుక్రీస్తు మార్గంలో నడుచు కుంటు సన్మార్గం లో ప్రజలను, క్రైస్తవులను నడిపించడంలో క్రైస్తవులు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. సభలో మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కార్కూరి రాంచందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్త మారి సూరిబాబు పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ నరేందర్ రెడ్డి, కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్ దేవయ్య, తాండూర్ సీఐ కె కుమారస్వామి, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ ల ఆధ్వర్యం పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

# ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్టుగా పనిచేయాలి

- **వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ**
- **వర్ధన్నపేట పోలీస్ ఏసీపీ కార్యాలయమును తనిఖీ చేసిన సిపి**



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి) :** వర్ధన్నపేట పోలీస్ డివిజనల్ కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. శుక్రవారం వర్ధన్నపేట ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ , ఏసీపీ నర్సయ్య మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ డివిజనల్ కార్యాలయమునకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు ఏసీపీ దర్యాప్తు అధికారిగా వున్న పెండింగ్ కేసుల వివరాలు, నేరస్తుల అరెస్ట్, కేసుల దర్యాప్తు స్థితి గతులపై పోలీస్ కమిషనర్ ఏసిపిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో అధికారుల పనీతీరుపై సమీక్షా జరిపారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో అధికారులు వ్యవహారిస్తే సహించేది లేదని, ప్రజలు పోలీసులపై పెట్టిన నమ్మకానికి తగ్గట్లుగా పనిచేయాలని. ముఖ్యంగా డయల్ 100 నుండి వచ్చే ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు తక్షణమే స్పందించి త్వరితగతిన బాధితులకు సహాయం అందించాలినని, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయం ఆవరణలో పోలీస్ కమిషనర్ మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, వర్ధన్న పేట, పాలకుర్తి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు శ్రీనివాస్ రావు, మహేందర్ రెడ్డి . ఎస్. ఐ లు రాజు, శ్రవణ్, సృజన్, చందర్, రాంచరణ్ పాల్గొన్నారు.

# రౌడీయిజానికి పాల్పడితే కఠిన చర్యలు

- గంజాయితో యువతను నిర్వీర్యం చేశారు
- గంజాయి విక్రయించే బ్యాచ్ బిఆర్ఎస్ వాళ్ళు కాదా ?
- నా ఇంటిపై దాడి చేస్తే భయపడను.
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** మంచిర్యాలలో గుండాయిజం,రౌడీయిజం చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు గుండాలను హంతకులను ఎలా ప్రోత్సహిస్తున్నారని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ప్రశ్నించారు. మంచిర్యాల పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయి వ్యాపారం చేస్తూ యువత భవిష్యత్తు అంధకారం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో గంజాయి విపరీతంగా విక్రయించి వారు యువత భవిష్యత్ అంధకారం చేస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఆయన తనయుడు విజిత్ రావు అండతో చెలరేగిపోయిన వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారన్నారు. అక్రమ వ్యాపారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో వారికి ఉపాధి కోల్పోయి నన్ను బెదిరించడానికి కొంతమంది నా ఇంటిపై మారణాయుధాలతో దాడికి ప్రయత్నించారని అలాంటి తాటాకు చప్పుళ్ల బెదిరింపులకు భయపడేది లేదని ఎంతటి వారినైనా చట్టం ముందు నిలబెట్టి శిక్షలు వేయిస్తామని తెలిపారు. గతంలో రాకేష్ లాంటి కొంతమంది బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లలో సెటిల్మెంట్ చేసి ఇష్టానుసారంగా వ్యవహరించారని గంజాయి విక్రయిస్తూ యువతను అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే విధంగా తయారు చేశారని అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే తనయుడు విజిత్ రావు సహకారంతోనే గంజాయి వచ్చిందని యువకుల జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. ఇప్పటికే పోలీసులు గంజాయి విక్రయించే వారిని, అరాచకాలకు పాల్పడిన వారిని ఐడెంటిఫై చేసి అరెస్టు చేసినప్పటికీ మరికొంతమంది పరారీలో ఉన్నారని వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. జిమ్ లు ఏర్పాటు చేసి ఆ వ్యాయామశాలలలో గంజాయి సరఫరా చేశారని మంచిర్యాలలో మూడు జిమ్ లలో ఇదే తంతు కొనసాగుతుందని ఆరోపించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 15 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు వంతెన నిర్మాణం అనుమతులు తీసుకువచ్చానని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అనుకున్న సమయానికన్నా ముందుగానే నిధులు తీసుకువచ్చి మంచిర్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. సంవత్సరం కాలంలో అత్యధిక నిధులు తీసుకువచ్చి మంచిర్యాల నియోజకవర్గాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గడిచిన తొమ్మిది నెలలలో కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని గత పాలకులు 10 ఏళ్లలో చేయని పనులు నేను సంవత్సరంలో పూర్తి చేసి చూపిస్తాను అని అన్నారు .ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాహుల్ ఉప్పలయ్య నస్పూర్ చైర్మన్ వేణు , తూముల నరేష్, చిట్ల సత్యనారాయణ, వంగపల్లి రవీందర్‌రావు బానేష్ మహిళా కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

- సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు



**ఆసిఫాబాద్, అక్టోబర్18(జనం సాక్షి):** పద్మశాలిల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్లా ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం సంఘ భవనంలో నాయకులతో కలిసి చలో ఎల్బీనగర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిలభారత పద్మశాలి సంఘం, తెలంగాణ పద్మశాలి సంఘం సంయుక్తంగా హైదరాబాదులోని ఎల్బీనగర్ హరిణి వనస్థలి జింకల పార్క్ లో ఈనెల 20న నిర్వహించనున్న పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం లో జిల్లాలోని పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలీల ఐక్యతను చాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడదాసు మల్లయ్య, నాయకులు లింగయ్య, ధర్మయ్య, శ్రీకాంత్, రమేష్, తిరుపతి, లక్ష్మీనారాయణ, చందు, వెంకన్న ,సంజీవ్ ,మంగ, విజయ, పుష్ప ,జయ ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్న ఏటూరునాగారం పోలీసులు



**ఏటూరునాగారం, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నుండి ఐటిడిఏ కార్యాలయం మూల మలుపుల వరకు జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా గుంతల మయంగా మారడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో, అద్వానంగా గుంతల అమాయమైన రోడ్డు మరమ్మత్తు పనులు కంకరతో గుంతలు పూడ్చివేసి ఏటూరునాగారం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమద రహిత జిల్లాగా ఉంచడం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికీ చాలాసార్లు రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఇట్టి గుంతలను పూడ్చడం జరిగింది పోలీసు వారి సేవలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దు

- సలహా సంఘం ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలి
- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్
- కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికుల ఆందోళన



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణం కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు ఆందోళన చేశారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు కట్టబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలు ఆలోచిస్తున్నాయని ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 19 79లో ఏర్పాటు చేసిన వలస కార్మికుల చట్టం, 1996లో ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సలహా సంఘం ఏర్పాటుచేసి ప్రభుత్వాలే వాటి ద్వారా పథకాలను అమలు చేయించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. కార్మికులు ప్రమాదంలో చనిపోతే రు.10 లక్షలు, శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే రు.5 లక్షలు కార్మికులకు అందించే లాభాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటీల యత్నాలు చేసి భవన నిర్మాణ కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారికి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాతరేసి.. విధులను వదిలేసి..

పరిష్కరిస్తూ, ప్రభుత్వ ఆశయాల కనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అధికారులు చెట్టాపట్టాలేసుకొని ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతూ ప్రభుత్వ ప్రతిష్టను మంటగలుపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజలు ప్రతి వారం అధికారుల దృష్టికి ఆ సమస్యలు తీసుకువస్తున్నప్పటికీ అవేమి పట్టించుకోకుండా ఇలాంటి ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతుండడం పట్ల పలువురు మండిపడుతున్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు హాజరయ్యే ప్రైవేటు కార్యక్రమాలకు అధికారులు కూడా విధులు పక్కన పెట్టి హాజరవ్వడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**జిల్లాలో గాడి తప్పిన పాలన..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పాలన గాడి తప్పినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. గత కొంతకాలంగా ప్రైవేటు కార్యక్రమాల్లో ఓ నియోజకవర్గ ప్రజాప్రతినిధితో పాటు జిల్లా స్థాయి అధికారులు కూడా పాల్గొంటున్నారని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయిలో ఉన్న అధికారులు వీలు చిక్కినప్పుడల్లా క్షేత్రస్థాయిలో పరిశీలించి అన్ని మండలాల్లో పరిస్థితులను చక్కబట్టాల్సిన అధికారులు కూడా ఆ వైపు చర్యలేమి చేపట్టకుండా, కనీసం జిల్లా కేంద్రంలోని తమ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్టారాజ్యంగా తిరుగుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు జిల్లా కేంద్రంలో జరిగే ప్రైవేట్ కార్యక్రమాల్లో మాత్రం చురుకుగా పాల్గొంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే మంజూరునగర్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి కూడా జిల్లా కేంద్రంలోని డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లాస్థాయి పశు వైద్యాధికారులతో పాటు మరికొంతమంది అధికారులు హాజరయ్యారని ఆరోపణలు వినవస్తున్నాయి. కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇలాంటి ప్రైవేటు కార్యక్రమాలకు ప్రభుత్వ అధికారులు వెళ్లడం పట్ల జిల్లాలోని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు చేపట్టి, పాలనను గాడిలో పెట్టాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్ శాఖ వాహనాలను తీసివేయాలి

- సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా, మున్సిపల్ కమిషనర్ కు వినతి



**తొర్రూరు టౌన్ ,అక్టోబర్ 18 (జనం సాక్షి) :** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్ శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం తొరూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయం ముందు పార్కింగ్ స్థలంలో ఎక్సైజ్ శాఖ వారు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను గ్రంథాలయం ముందు స్థలంలో పెట్టడం వల్ల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఎక్కడ వాహనాలు నిలపాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదే దారి పోలీస్ స్టేషన్ కు వెళ్లే దారి కావడం వల్ల ఇరుపక్కల వాహనాలు నిలపడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురికావడమే కాకుండా... ఇరుపక్కల వాహనాలు నిలవడంతో వాహనాలకు చలానాలు వేయడమే కాకుండా వాహనాలను తీసుకువెళ్లి కేసులు పెడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రంథాలయం ముందు ఉన్న వాహనాలను తీసివేసి మరోచోటుకు తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, పెరుమాండ్ల మధుబాబు, కొంపెల్లి వెంకట్ రెడ్డి, నిమ్మల సోమయ్య, శివరాత్రి యాకన్న, బీమా నాయక్, వీరభద్రం, పురుషోత్తం, మందపురి శ్యామ్, పాష తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల అక్రమ రవాణా



- 22 మూగజీవాలు గోశాలకు తరలింపు
- ఐదుగురి పై కేసు నమోదు..

ఏటూరునాగారం, అక్టోబర్ 18(జనంసాక్షి) : మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను అక్రమంగా తరలిస్తున్న ఐదు గురి పై కేసు నమోదు చేసి డీసీఎం. కారు సీజ్ చేయడం జరిగిందని ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా వస్తుండడం దాని వెనకాల డీసీఎం వాహనం అతివేగంగా ఒకదాని వెనుక ఒకటి రావడంతో వాహనాలను ఆపి తనిఖీ నిర్వహించారు. కన్నబోయిన శీను తండ్రి కొమరయ్య ఓ విలేకరి ముసుగులో సెల్ షాప్ నిర్వహణ చేస్తూ గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతూన్నాడు. వాహనాలలో రాత్రిపూట.మూగ జీవాలను తరలిస్తున్న క్రమంలో తన కారును ఎస్కార్ట్ వాహనంగా ముందు వెళ్తూ వాహనాలు దాటిస్తున్నారు. అలాగే మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన ఆత్కూరి రవీందర్, ఏటూరు నాగారం మండలం దొడ్ల కొత్తూరు గ్రామానికి చెందిన జైస్వాల్ కుమార్, జంగాలపల్లికి చెందిన కొడాలి కృష్ణ ఉచిత శ్రీనులు కలిసి ముందు ఎస్కార్ట్ గా కారులో వెనుక డీసీఎంలో 22 మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వీరిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మూగజీవాలు ఇసుక అక్రమ రవాణా అసాంఘిక కార్యక్రమాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేసినట్టు ఏటూరునాగారం ఎస్సై తాజుద్దీన్ తెలిపారు.



## వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్

ములుగు ప్రతినిధి, అక్టోబర్ 18(జనంసాక్షి) : వార్షిక తనిఖీల్లో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి డా శబరిష్ తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్ లో గల రికార్డ్స్ ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్, ఆయుధ సామాగ్రిని ని సిబ్బంది నైపుణ్యాన్ని తనిఖీ చేసారు. ఈ తనిఖీలో ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ గంజాయి రవాణా పై ఎక్కువగా దృష్టి సారించాలని ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో ఉన్నందున ప్రజల భద్రత కై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటాపురం కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు, శిక్షణ (ప్రొబేషనరీ) ఎస్ఐ అంజినేయులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాల దారిలో ప్రజల ప్రయాణం

- మమ్మల్ని రక్షించండి సీఎంకు దరఖాస్తు
- 353 సి జాతీయ రహదారిని సరి చేయండి

కాటారం అక్టోబర్ 17 (జనంసాక్షి) : మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం నుండి భూపాలపల్లి వరకు ఉన్న జాతీయ రహదారి నిత్యం ఇసుక లారీలతో అధిక లోడుతో ఉండడం వలన రోడ్డు ఒకవైపు కాలువల మాదిరిగా లోతైన కాల్ వై ఏర్పడి నిత్యం ప్రయాణికులు చిన్న వెహికల్ ప్రయాణికులు తమకు తామే పడి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం. కాటారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సీఎం రేవంత్ రెడ్డి గారికి లేఖ రాస్తూ ఈ ప్రాంతం యొక్క ఆవేదనను వెల్లబుచ్చాడు ప్రభుత్వం వెంటనే మేల్కొని సామాన్య ప్రజల జీవితాలను కాపాడాలని అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను క్రమబద్ధకరించి ఇకనైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజల తరఫున విజ్ఞప్తి చేశాడు

# న్యూట్రిషన్ కిట్లను పంపిణీ

- సీఐ బానోత్ కాశీరాం నాయక్



మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి): మానుకోట జిల్లా గూడూరు మండలం ఏపూర్ గ్రామంలో ఇటీవల విష జ్వరాల బారిన పడి అనారోగ్యానికి గురైన గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి డాక్టర్ రోయ్యూరి సురేష్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్, బేరా సొసైటీ వారి సహకారంతో ఎన్టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ రామన్న నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికి న్యూట్రీషియన్ జ్యూస్ కిట్లు, బియ్యం, పప్పు, బిస్కెట్ ప్యాకెట్లు, తదితర సామాగ్రిని అందించుటకు ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలకు న్యూట్రీషియన్ కిట్లను సిఐ బానోత్ కాశీరామ్ నాయక్ ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ బానోత్ కాశీరామ్ నాయక్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్, బేరా సొసైటీ వారు ఏపూరు గ్రామ ప్రజలకు సహాయం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనందకరమని లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షేపార్డ్, బేరా సొసైటీ వారు వరద బాధిత కుటుంబాలకు చేదోడువాదోడుగా ఉంటూ ఎంతో మంది పేద ప్రజలకు ఎనర్జీ ఫుడ్ ను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ డాక్టర్ లయన్ రోయ్యూరు సురేష్, బేరా సొసైటీ ప్రతినిధులు ఏపూరి గ్రామ ప్రజలకు విషజ్వరం బారిన పడ్డ వారికి ఎనర్జీ ఫుడ్డును అందిస్తూ గొప్ప కార్యక్రమం చేయడం శుభ సూచికమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపూరు గ్రామ పెద్దలు బానోత్ చందా, వాంకుడోత్ చందూలాల్, వాంకుడోత్ గోపీనాథ్, భానోత్ ఈశ్వర్, కొండాపురం సుధాకర్, అజ్మీరా ఈశ్వర్, వంకుడు భధ్య, భయ్యా మల్లేశం, భానోత్ తరుణ్, సిద్ధు, రాకేష్, లోకేష్, భగత్ సింగ్, అధ్యరామ్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంపు -2024లో 4వ రోజు కార్యక్రమం




ములుగు ప్రతినిధి, అక్టోబర్ 18(జనంసాక్షి) : వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ క్యాంపు -2024 లో 4వ రోజు ఉదయం యోగ సాధన తరువాత జరిగిన క్లాస్సెస్ నందు మొదట గోవిందరాజ్ విసిటింగ్ ప్రొఫెసర్ నాగార్జున యూనివర్సిటీ టూరిజం డిపార్ట్మెంట్ ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపు పొందిన వివిధ ప్రాంతాలలో టూరిజం ఏవిదంగా అభివృద్ధి ఛండాలో వివిధ రాకలైన టూరిజం ప్రొడక్ట్ వాటి లక్షణాలు, ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధి చెందాలంటే ఈ రకమైన ప్రొడక్ట్ ఉండాలో వాటిని అభివృద్ధి చేయడానికి టూరిజం స్టూడెంట్స్ ఉపాధి పొడదానికి అవకాశాలను వివరించారు. అచ్చిమెంట్ అక్కర్యించడానికి వివిధ ప్రాంతాలలో ఉపాయ్యోగించే అడ్వర్టిసేమెంటెంట్స్ మరియు సాధనలను వీడియోద్వారా చూపించారు. మరొక రిసోర్స్ పర్సన గా వచ్చిన ప్రొఫెసర్ వై సుదర్శన్ రావు పూర్వ భారతీయ చారిత్రక పరిశోదనా మండలి అధ్యక్షులు హెరిటేజ్ అంటే భారత్ అనే పేరు నుండే మన హెరిటేజ్ ప్రారంబామైనాదని. హెరిటేజ్ లేదా ఒక మొన్యుమెంట్ చూస్తే దాని గొప్పదనం తెలవాలంటే ఆ ప్రాంత చరిత్ర సంస్కృతి అర్థం చేసుకొన్నపుడే అశ్వదిస్తామని అదేవిదంగా ఇతరులకు మన వారసత్వం గ్యాప్యధనాన్ని ఇతరులకు వివరిస్తామని తెలిపారు. ప్రపంచం లో ఏదేశానికి 2000 సంవత్సరాల కంటే ఎక్కువ చరిత్ర లేదని కాని భారతీదేశానికి 5000 సంవత్సరాల చరిత్ర మరియు అన్ని దేశాలు మాననుండే సంస్కృతిని నేర్చుకున్నాయని. భారత వరసత్వ గొప్పదనాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాసిన బాధ్యత ప్రపంచ వారసత్వ వాలంటీర్ మరియు టూరిజం వాలంటీర్స్ పై ఉందని దానికోరకు భారత్ అనేది దేశం పెరుకదాని భారత్ అనేది ఒక అపార్వమైన సంస్కృతి సంప్రదాయాలను నిలయమని దాని గొప్పదనాన్ని సంపూర్ణగా తెలుసుకోవాలంటే దేశంలోని వివిధ రాకలైన సంస్కృతిని భారతీయ కోణం లోనే అర్థం చేసుకోవాలని వివరించారు. భారతదేశం లో ప్రతి విషయం భారత తత్వం లో అర్థం చేసుకోవాలని ప్రతి విషయం లో ఇదేశంలో తాత్విక చింతన తరువ్వా అభివృద్ధి చెందిదని వివరించారు. భోజన విరామం తరువాత జరిగిన కార్యక్రమం లో, గోవిందరాజ్ టూరిజం ప్రొడక్ట్ మరియు వాటి ద్వారా ఉపాధి, ఉద్యోగావాఖాశాలతో పాటు విదేశీ మారకం పొదడం సాధ్యమని. భర్తదేశంలో ఉన్న అవకాశాలను వివరించారు. అనంతరం టూరిజం సర్వ్యాయిస్ ను ఎలా ప్లాన్ చెయాలి. టూరిస్ట్ లను ఎలా అక్కర్శించాలి వారి సమయం మరియు ధనం వృధా కాలేదని భావించేలా ప్లాన్ చేయడానికి వాలంటీర్స్ తో కార్యశాల నిర్వహించారు.

## రిట్రోఫిటెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక



నిర్మల్ బ్యూరో, అక్టోబర్18 (జనంసాక్షి) : శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలోని జిల్లా స్క్రీనింగ్ కమిటీ, అర్హులైన వికలాంగులకు రిట్రోఫిటెడ్ మోటరైజ్ వాహనాల పంపిణీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికకు హాజరైన వికలాంగుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజేందర్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, వికలాంగులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా రవాణా చేస్తున్న ద్విచక్ర వాహనాల స్వాధీనం



నర్సంపేట అక్టోబర్ 18 (జనం సాక్షి) : నర్సంపేట మండలం పర్శ నాయక్ తండ నుండి నాగుర్లపల్లి మరియు నర్సంపేట లకు కొందరు వ్యక్తులు అక్రమంగా నాటుసారాను రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు దాడుల నిర్వహించినట్టు ఎక్సేంజ్ సిఐ ఆర్ నరేష్ రెడ్డి శుక్రవారం తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాగులపల్లి గ్రామ శివారులో మరియు నర్సంపేటలోని మాదన్నపేట రోడ్ లో వాహన తనిఖీలు నిర్వహించారు. పర్శ నాయక్ తండాకు చెందిన బానోతు రాజేంద్రప్రసాద్, బానోతు సాంబయ్య ఇద్దరు వ్యక్తులు నాటు సారాను రవాణా చేస్తూ పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలను మరియు 11 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. ఈ దాడులలో ఎస్ఐలు శార్వాణి రాజన్న సిబ్బంది రామ్మూర్తి, నాగరాజు, దిలీప్, రంజిత్, హైమద్, వినోద్ పాల్గొన్నారు

## ఆవులు,గేదెలకు గాలికుంటు వ్యాధి టీకాలు



మంగపేట అక్టోబర్18 (జనంసాక్షి) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గాలికుంటు వ్యాధి సమూల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని తిమ్మంపేట,అబ్బాయిగూడెం గ్రామాలలో శుక్రవారం ఆవులకు,గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరిగింది అని తిమ్మంపేట జూనియర్ పశు వైద్యాధికారిని రజిత తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర వినోద్, ప్రైవేట్ వ్యాక్సినేటర్ శ్రీను, రమాదేవి నాగరాజు లు పాల్గొన్నారు.

## స్పెషల్ సమ్మరీ రివిజన్- 2025, స్వీప్ ఆక్టివిటీస్‌పై యాక్షన్ ప్లాన్

మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 18 (జనం సాక్షి): కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి స్పెషల్ సమ్మరీ రివిజన్– 2025, స్వీప్ ఆక్టివిటీస్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్– 2025 స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకొనుటకు యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యాసంస్థలు, గ్రామీణ, పట్టణ పరిధిలలో బూత్ లెవెల్ అధికారులు, స్వయం సహాయక బృందాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, యువత లో చైతన్యం కల్పించి ఓటరుగా నమోదు చేసుకొనుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, స్వీప్ నోడల్ అధికారి జి.మరియన్న, డిపిఒ హరిప్రసాద్, డిఇఒ రాజేశ్వర్, కలెక్టర్ పరిపాలన అధికారి పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి



**భీమదేవరపల్లి:అక్టోబర్18(జనం సాక్షి)** మండలంలోని కొత్త కొండ గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాన్ని హన్మకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి, సందర్శించారు. అంగన్వాడీ చిన్నారుల్లో పోషకాహార లోపాలు తలెత్తకుండా ఉండేందుకు పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.పిల్లలలో చిన్న వయసు నుంచే సరైన ఎదుగుదల ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.పిల్లల్లో పోషకాహార లోపం ఏర్పాడకుండా బాలామృ తం,ప్లస్ ను సరైన విధంగా వినియ్యోగించుకోవాలన్నారు.గర్భిణీ బాలింత లకు హిమ్మోగ్లోబిన్ తగ్గకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ,ప్రతి గర్భిణీ పౌష్టికాహారంతో పాటు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలన్నారు. కరెంటు ప్రాబ్లం ఉన్నది పరిష్కరించేలా చూస్తాం తెలిపారు. అనగన్వాడి కేంద్రాన్ని ఏదైనా ప్రభుత్వం బిల్డింగ్ ఉంటే అందులోకి షిఫ్ట్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సూర్యం, ఎంపీడీవో వీరేశం,సీడీపీఓ స్వరూప, మెడికల్ ఆఫీసర్, అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గురుకులాలకే పెద్దపీట

## ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

### విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు- ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**తొర్రూర్ టౌన్, అక్టోబర్ 18 ( జనం సాక్షి)** శుక్రవారం రోజున మహబూ బాబాద్ జిల్లా, తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల , కళాశాల, మరియు మైనారిటీ సంక్షేమ వసతి గృహాన్ని అకస్మితకంగా తనిఖీ చేసిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొని పాఠశాలలోని, సదుపాయాలు,చెత్త,మరుగుదొడ్ల,నిర్వహణ,సిజనల్ జ్వరాలు,తీసుకోవలసిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకొని,విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి “హనుమాండ్ల యశస్వినీ ఝాన్సీ రెడ్డిఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు, విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులను మందలించారు,సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం గురుకులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, బిజ్జల అనిల్, ముఖ్య నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జెయింట్ కలెక్టర్



**భీమదేవరపల్లి:అక్టోబర్18(జనం సాక్షి)** మండలంలోని కొత్త కొండ గ్రామంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాంన్నికి విచ్చేసిన హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచి కొలుగురి రాజు,స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం వరి ధన్యాం కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పోందాలని అధికారులకు సూచించారు.దళారులను నమ్మి మ్మెసపోవద్ద న్నారు .కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి,డీఆర్డీవో నాగ పద్మజ,డిఎం మహేందర్, డిపిఎం ప్రకాశం,ఎంఏవో పద్మ, ఏఈఓ సుమలత, సాధన, ఏపీ డి శ్రీనివాస్,డిప్యూటీ తాసిల్దార్ సూర్య,ఎంపీడీవో వీరేశం,ఏపీఎం దేవానంద్,పంచాయతి కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివో అధ్యక్షులు అనూష,జ్యోతి, స్వరూప,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనం సాక్షి)** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వరంగల్ తూర్పు , రంగశాయిపేట్ నందు అతిథి అధ్యాపకుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ వి. రాధిక ఒక ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు పీజీలో 60 శాతం ఉత్తీర్ణతతో పాటు నెట్/ స్లేట్/ పిహెచ్డి ఏదైనా అర్హత కలిగి ఉండాలనితెలియజేశారు.ఫిజిక్స్-1, ఎకనామిక్స్-1 ,హిస్టరీ -1 పోస్టులకు అభ్యర్థుల నుండి ఈ నెల 19-10-2024 నుండి 25-10-2024 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ తెలియచేశారు.అభ్యర్థులకు 26-10-2024 తేదీన రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహిస్తామని తెలియచేశారు.

# పెండింగులో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలి

## ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీఎంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలో 1000 మంది డిగ్రీ, ఇంటర్ విద్యార్థులతో పెండింగులో ఉన్న స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖమంత్రిని వెంటనే నియమించాలని తిలక్ స్టేడియం1గ్రౌండ్ నుండి కాంటా చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి గత ప్రభుత్వం, ఇప్పటి ప్రభుత్వం దాదాపు 7 వేల కోట్ల పైచిలుకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను, విద్యా సంస్థలను నానా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రోజు రోజుకు కళాశాలలు మూసివేతకు గురవుతున్నాయని, పేద విద్యార్థులకు విద్య అందని సరుకుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి లేక విద్యా వ్యవస్థ కుంటు పడుతు ందన్నారు. పేరుకు మాత్రమే బడ్జెట్లో నిధులు కేటాయించామని చెప్పడం, పేపర్లకే పరిమితం చేస్తున్నారు తప్ప అధికారికంగా విడుదల చేయట్లేదన్నారు. విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, కళాశాలలు నడుపలేక, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక అప్పులు తీర్చలేక కళాశాలల యాజమాన్యాలు అప్పుల ఊబిలో కురుకుపోతూ ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొన్నదన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది కళాశాలలలో పనిచేస్తున్నారని, వీటి మూసివేత వల్ల వీరందరు రోడ్డున పడతారని, నిరుద్యోగం పెరిగి పోతుందని, దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. టోకెన్ ఎమౌంట్ కాకుండా పూర్తి బకాయిలు వెంటనే విడుదల చేయాలని, లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, ఎంపిల ఇండ్లతో పాటు అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర సహాయకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఎఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు అల్లి సాగర్, ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్ కుమార్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యుడు శ్రీకాంత్, ఎఐఎఫ్డివై జిల్లాకార్యదర్శి పసులేటి వెంకటేష్, ఎన్సిపి జిల్లా అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**రాయపర్తి,అక్టోబర్18(జనంసాక్షి):**రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో,మండల కేంద్రంలో ఐకెపి, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,జిల్లా కలెక్టర్ సత్య శారద కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్ముకోని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు.ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని అన్నారు.ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్డిఓ కంసల్య దేవి,డిఎంఓ సురేఖ,డిఎంసివిల్ సప్లై ఆఫీసర్ సంధ్యారాణి, డిపిఎం భవాని,ఎంపీడీవో కిషన్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎపిఎం కిరణ్ కుమార్,పీఏసీఎస్ చైర్మన్ రాంచందర్ రెడ్డి,డైరెక్టర్ కుంట రమేష్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,రాయపర్తి పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,సీసీలు యాదగిరి, పావని,దేవేంద్ర,అనిత,ఎఫ్పిసి అకౌంటెంట్ రాము అధికారులు ,రైతులు, హమాలీలు,కమిటీ సభ్యులు,వివోఏలు,వివో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ్ గ్రాండ్ హెూటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణంలోని నూ తన సమీ కృత కూరగాయల మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రావణ్ గ్రాండ్ హెూటల్ ను శుక్రవారం ఎమ్మె ల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రజలకు అందు బాటులో ఉండేలాగా హెూటల్లో ఏర్పాటు చేయడం అభినం దనీయమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, వార్డ్ కౌన్సిలర్ కొమ్ము సురేష్, గొల్లపల్లి మాజీ ఎంపిటిసి బొమ్మన హరీష్ గౌడ్, దుర్గం గోపాల్, హెూటల్ యజమాని శ్రావణ్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఏడి ని కలిసిన వినాయక కాలనీవాసులు

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శంభునిపేట విద్యుత్ సబ్ స్టేషన్ కు.. కొత్తగా వచ్చిన ఏడి పి. చంద్రమౌళి ని మర్యాదపూర్వకంగా శ్రీ వినాయక కాలనీవాసులు శుక్రవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఏడి చంద్రమౌళికి శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక కాలనీ అధ్యక్షుడు. పోలుసాని సుభాష్ రావు, రవీందర్ మరియు శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**నెరడిగొండ అక్టోబర్18(జనం సాక్షి):** అంగన్వాడీలో చిన్నారులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని స్పెషల్ అఫిషర్ రవీందర్ ఎంపిఓ లక్ష్మీ న్ లు అన్నారు. శుక్రవారం మండలంలోని తేజపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రాలలోని సరుకులను పిల్లల హాజరు రిజిస్టర్ పట్టికలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు మెనూ ప్రకారం ఆహార అందించాలని అన్నారు .పిల్లల బరువులను ఎత్తు ప్రతినెల చూడాలని అంగనవాడి టీచర్లను సూచించారు. ప్రతిరోజు పిల్లలకు ఉడకబెట్టిన గుడ్డు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు స్పెషల్ అధికారి రవీందర్ ఎంపీఓ లక్ష్మణ్ పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్ అంగన్వాడి టీచర్లు ఎన్ బీమా భాయ్ డి.జ్యోతి తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరైన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనం సాక్షి)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని కడిపికొండలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన దేశంలోని ఏకైక ప్రభుత్వం మనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాలు, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతు కూడా ధాన్యం విషయంలో మోసపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయవచ్చునని అన్నారు. రైతులను ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి రూ. 500 లను బోనస్ ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ విషయాన్ని రైతులందరూ గుర్తుంచుకోవాలన్నారు. సన్న రకం ధాన్యాన్ని ఎన్ని క్వింటాలు పండిస్తే అన్ని క్వింటాలును కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దొడ్డ సన్న రకం ధాన్యాలను కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దొడ్డు, సన్న రకం దాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. రూ. 25 వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూర్చిందని, రైతులు ధాన్యం అమ్మిన కొద్ది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యం అందుబాటులో ఉంటుందన్నారు. 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసి ఇంకా మూడు నాలుగు నెలల్లో మరో రూ. 12 కోట్లను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. 43 లక్షల మంది రైతులకు రూ. 30 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు. పంటల సాగుకు నాణ్యమైన కరెంటును ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు విద్యుత్తు సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని ప్రతి మండలంలో శుక్రవారం ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వరి కోతలకు హార్వెస్టర్ యంత్రాల కొరత లేకుండా ఉండేందుకు వాటి యజమానులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. వరి కోతలకు హార్వెస్టర్ల వినియోగంతో ఎలాంటి తరుగు లేకుండా వస్తుందని అన్నారు. రైతులతో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిసు _న్నట్లు తెలిపారు. ఈసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేరువేరుగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ నుండి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తెలుపు, నీలిరంగు టోకెన్లను ఇవ్వాలని ఏఈఓ లను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి రైతులకు అవగా హన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, అనిత రంజిత్, దర్గా కాజీపేట పిఏసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, డి సిఓ నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలి

## తెలంగాణ రాష్ట్ర, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్



**బెల్లంపల్లి, అక్టోబర్18, (జన ంసాక్షి** )రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా (రైతు బంధు) డబ్బులు రైతుల ఖాతాలో వెంటనే జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, ఖరీఫ్ సీజన్ దాటిపోయి మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వము రైతులందరికీ ఎకరాకు 7500 జమ చేయాలని అన్నారు. రైతు భరోసా విషయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోజుకో మాట మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చదువుల దుర్గమ్మ, కోండు సాయి కుమార్, ఠాకూర్ శ్యామ్ సింగ్, ఉప్పరి స్వామి,చదువుల పోచయ్య, మేకార్తి మల్లక్క, జక్కం కమల, చదువుల భీమక్క, కోట్ల రాజేశ్వరి, పంబాల పోశక్క, కుందేళ్ళ సుప్రియ, పోతరవేని లక్ష్మి కాంత, ఎటకార్ల శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడిపై దాడికి పాల్పడిన వ్యక్తి పై చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర అధ్యక్షుడు సట్టి సాయన్న



**నిర్మల్‌బ్యూరో,అక్టోబర్18 ,జనంసాక్షి,,** కడెం మండల పెర్కపల్లి గ్రామ సాదు రమేష్ దివ్యాం గుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తూన్నట్లు తెలంగాణ దివ్యాంగుల పునరావాస అభివృద్ధి ఆర్గనైజషన్ రాష్ట్ర అధ్యక్షుడు సట్టి సాయన్న తెలిపారు. శుక్రవారం అసంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడుతూ బాధితుడు స్థానిక కడెం పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కనీసం పోలీస్ లకు దివ్యాంగుల చట్టాల పట్ల అవగాహనా లేక దివ్యాంగుల ప్రత్యేక చట్టాలు 2016 సెక్షన్ 92 ప్రకారం అమలు చేయడం లేదని మండిపడ్డారు. జిల్లాలో అక్కడక్కడ జరుగుతున్న దివ్యాం గులపై దాడులకు జిల్లా ఎస్పీ స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈసమావేశంలో క్రాంతికుమార్, ఇసాక్ అలీ, నారగౌడ్, శివకుమార్,గాంధారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు

## మహిళతోపాటు ఇద్దరు విటుల అరెస్ట్

## టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ వెల్లడి

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనం సాక్షి)** నమ్మదగిన సమాచారం మేరకు సుబేదారి రెవెన్యూ కాలనీ లోఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళను మరియు విటుడులను ను టాస్క్ ఫోర్స్ మరియు సుబేదరి పోలీసులు సంయుక్తంగా రైడ్ నిర్వహించి అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం సుబెదారి రెవెన్యూ కాలనీ హనుమకొండ జిల్లా చెందిన ఒక మహిళ ఇల్లు కిరాయికి తీసుకొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పిచ్చి గత సంవత్సరం నుండి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా సులభంగా డబ్బులు సంపాదిచలని వ్యభిచారం చేయిస్తుంది. ఈ క్రమంలో శుక్రవారం 1.తడక అరుణ్ తండ్రి: రాంప్రసాద్ రంగాషాయిపేట్ వరంగల్ 2. జక్కుల అరవింద్ తండ్రి సంపత్ రంగాషాయిపేట్ ఇద్దరు మహిళతో ఒప్పందము కుదిర్చి వ్యభిచారం చేస్తుండగా టాస్క్ ఫోర్స్ మరియు సబేదారి పోలీసులు రైడ్ చేసి బాధిత మహిళలను కాపాడి, నిర్వాహకురాలు అయిన 1.బాణాసి స్వర్ణలత భర్త రామచందర్ వయస్సు 39 సం.లు కులం ఎస్సీ దేశాయిపేట్ వరంగల్ ను తదుపరి విచారణ నిమిత్తం సుబేదారిపోలీసులకు అప్పగించడమైనది. ఏ.మధుసూదన్, ఎసిపి, టాస్క్ ఫోర్స్ ఆఫ్ పోలీస్, వరంగల్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్ గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని, ఇదే వృత్తిగా చేసుకొని రూములు తీసుకొని వ్యభిచారం చేస్తూ పదే పదే దొరికిన నిర్వాహకులపై పిడి చట్టము అమలు చేయబడునని హెచ్చరించినారు. హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేసినందుకు సార్ల రాజు, ఇన్స్పెక్టర్, భాను ప్రకాష్, ఆర్ ఎస్ ఐ మరియు మిగితా సిబ్బంది ని ఏసిపి అభినందించారు...

# వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు అందజేత



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రొఫార్మాను వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట టి యు డబ్ల్యూ జే ఐ జె యు నాయకులతో కలిసి అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీరాం రామచందర్, మట్టదుర్గ ప్రసాద్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజెయు అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ ..వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం టియుడబ్ల్యూజే – ఐజెయు జిల్లా శాఖ పక్షాన మీడియా అకాడెమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం వరంగల్ లో వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇళ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు కోరుతూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం. కింద తెలిపిన ఫార్మాట్ లో అప్లికేషన్ పూర్తి చేసి 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా యూనియాన్ ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్ కు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ఇ సి నెంబర్ విజయరాజ్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ వెంకన్న , వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల అశోక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆడేపు సాగర్, ఐ జె యు జిల్ల నాయకులు శ్రీధర్, గజ్జె సురేష్ బాబు , బాలాజీ నాయక్, అజయ్, వెంకన్న, సతీష్,కుమార్, అమీర్, శంకర్, కృష్ణ, శ్రీనివాస్, బాబర్, శ్యామ్, పంచకం నరసయ్య, రాజు, ముమెన్, గణేష్, వలిశెట్టి మురళి ,కృష్ణ ప్రసాద్, రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**బెల్లంపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఎస్పి కంటే తక్కువకు కొనుగోలు చేయరాదన్నారు. రైతుల నుండి తక్కువ ధరకు కొనుగోళ్లు జరిపితే కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేయింగ్ మిషన్, ప్యాడి క్లీనర్, టార్పాలీన్, గని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి కేంద్రంలో తాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు ఆధార్, బ్యాంక్ ఖాతా, పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలు, ఫోన్ నెంబర్ తప్పనిసరి అందజేయాలని అన్నారు. తేమ శాతం వివరాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు కొనుగోలు నిరంతర పర్యవేక్షించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అధికారులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నేల 19 విద్యుత్ అంతరాయం

మహదేవపూర్ అక్టోబర్ 18 (జనంసాక్షి) మహదేవపూర్ కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తేలియజేయునది సబ్ స్టేషన్ మరమతుల దృష్య 19 శనివారం ఉదయం 9-00 గంటల నుండి 10- 00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడునని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కరంటు ఎఈ తమప్రకటనలో తెలిపారు.

## పాలియేటివ్ కేర్ డే వారోత్సవాల కార్యక్రమం



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 18 (జనంసాక్షి).** పాలియేటివ్ కేర్ వైద్యుడు డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ డిఎంహెచ్ఓ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పాలియేటు కేర్ ప్రపంచవ్యాప్తంగా చాలా కాలం నుండి నిర్వహిస్తున్న కార్యక్రమం. ఈ పాలియేటు కేర్ యొక్క ముఖ్య ఉద్దేశం అచేతన వ్యాధితో బాధపడుతూ, తన పనులు తను చేసుకో లేని స్థితిలో మరీ ముఖ్యంగా క్యాన్సర్ నిర్ధారణ అయ్యి నొప్పి తట్టుకోలేని వారికి చికిత్స అందించడమే ఈ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం. ఈ కోణంలో 2022లో మొదలుపెట్టి మూడు విధాలుగా ఒకటి రెండు మూడు ఐపీ సేవలు 2023 నుండి ఈరోజు వరకు ఓపి 435, ఐపి 521, ఓం కేర్ 2136 మందికి సేవలందించడం జరిగింది. అచేతన స్థితిలో ఉన్న రోగికి బంధువులు అయిన కొడుకులు కానీ కోడలు కానీ కూతుర్లు గాని చేయలేని సపరియలు, సిబ్బంది అందించి, ఎంతో పుణ్యంతో కూడిన సేవా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఆర్ఎంఓ డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్సీడీ డాక్టర్ పవన్,నర్సింగ్ సూపర్డెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**రాయపర్తి,అక్టోబర్ 18(జనంసాక్షి)** :రాయపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాల యంలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరయ్యారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరైన 13,01,508 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు,నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయార్థ హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చెలిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,పట్టణ అధ్యక్షులు మచ్చ రమేష్,గోవర్ధన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మచ్చ నీలయ్య,ముద్రబోయిన వెంకన్న,ఉల్లెంగుల నర్సయ్య,బరెడ్డి,ఇంతల వీరారెడ్డి,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు,లబ్ధిదారులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )**బెల్లంపల్లి పట్టణం కాంటా చౌరస్తా వద్ద శుక్రవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ 286వ సారి అన్నదానం చేశారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని అన్నారు. దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించామని, దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. దాతల కోరిక మేరకు 286 వసారి దాత మద్దెల లక్ష్మి - రాజనర్సు దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారన్నారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత మద్దెల గోపి కుటుంబ సభ్యులు, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఫోరమ్ అధ్యక్షుడు రాములు నాయక్,నాయకులు కుంబాల రాజేష్, యాదగిరి, గోపి, వెంకటేష్, అరుణ్, చంద్రశేఖర్, అలిబాయ్, ఉమాకాంత్, గద్దెల కుమార్, ఐలన్న, ప్రశాంత్, రాజు, గద్దెల కుమార్, వంశీ, నర్సన్న, సురేష్, రాజం జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు బియ్యాల అంజయ్య, గెల్లి రవి కుమార్ , నిచ్చకోల గురుస్వామి,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్న నాయకులు

### సీనియర్ నాయకుల ఆరోపణ



బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని పార్టీలోకి కొత్తగా వచ్చిన కొందరు తప్పుదోవ పట్టిస్తున్నారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం నెన్నెల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు కొత్తగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది పార్టీలు మారిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తప్పుడు కార్యక్రమాలు సృష్టించి ఎమ్మెల్యే మెప్పు కోసం తపించి పోతున్నారని అన్నారు. గత సంవత్సరము నుంచి నడిచిన షాపులను మళ్ళి రీఓపెనింగ్ చేయించి పార్టీ పరువు మర్యాదలకు భంగం కలిగించారని అన్నారు. దీన్ని అవమానంగా బావించి కార్యక్రమానికి హాజరు కాలేకపోయామన్నారు. ఎమ్మెల్యే చాలా మంచి వారైనప్పటికీ కొందరు పార్టీ విలువలు తెలియని, కొత్తగా వచ్చిన కార్యకర్తలు తప్పుడు సమాచారం ఇస్తూ పార్టీ మర్యాదలకు భంగం కలిగే ప్రవర్తిస్తున్నారని అన్నారు. సీనియర్ నాయకులుగా మొదటి నుండి పార్టీ జెండ మోసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియకుండ కార్య క్రమాలు చేయిస్తున్నారన్నారు. ఇందిరమ్మ కమిటిలు మండలములోని అన్ని గ్రామాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తెలియకుండ కొంత మంది పార్టీ మారిన కార్యకర్తలు వారి ఇష్టానుసారంగా కమిటీలను పోన్ల ద్వారా, ఎప్పుడు పార్టీ కార్యక్రమాలకు హాజరు కాని కొత్తవారిని నియమిస్తూ తప్పుడు కమిటి సభ్యులపేర్లు పంపినారని ఆరోపించారు. దానిని నమ్మికొని ఆమోదించారని అన్నారు. ఇక ముందు ఈలాంటి తప్పుడు పనులు చేస్తే పార్టీ పరువు పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ దెబ్బతినే అవకాశము ఉన్నదన్నారు. పార్టీ పరువు దృష్టిలో పెట్టు కొని ఎమ్మెల్యే చొరవ తీసికొని ఎటువంట కార్యక్రమాలు జరిగిన సీనియర్లకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు బానేష్, ఠాకూర్ గోవింద్ సింగ్, పల్లె చంద్రయ్య, దుర్గం గంగయ్య, ఎనగంటి మధుకర్ రెడ్డి, గడ్డం చంద్రమౌళి గౌడ్, గట్టు శివలింగు, గట్టు రాజయ్య పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌ల ద్వారా మహిళలు ఉపాధి పొందాలి



**ఆసిఫాబాద్,అక్టోబర్,18(జనం సాక్షి)**కుట్టు మిషన్ ల ద్వారా మహిళలు ఉపాధి పొందాలి అని ఔట్ రీచ్ మ్యాప్ సేవ సంస్థ సెక్రెటరీ కారోలిన్ విగ్ అన్నారు. శుక్రవారము కుంరం భీమ్ జిల్లా తిర్యాని మండలం ఎదులపాడు గ్రామపంచాయతీ పరిధి లోని పాటగూడ డొండ్ల గ్రామములో ఔట్ రీచ్ మ్యాప్ సేవ సంస్థ మంచిర్యాల్ శాఖ అధ్వర్యములో 20 మంది గిరిజన మహిళలకు 5 నెలలు కుట్టు మిషను శిక్షణ ఇచ్చి 16 మంది మహిళలకు సబ్సిడిలో కుట్టుమిషన్ లు సర్టిఫికెట్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రములో ఆ సంస్థ ప్రతినిధులు కో-ఆర్డినేటర్ స్టీవెన్ , బి.ప్రమోద్, లలిత, గ్రామ పంచాయతీ సెక్రటరీ అశోక్, గ్రామ పటేల్ మోతి రాం , ట్యూటర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షుల సమావేశం



**మల్హర్, అక్టోబర్ 18(జనంసాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ విభాగం జిల్లా చైర్మన్ దండు రమేష్ ఆధ్వర్యంలో మల్హర్ మండలం ఎస్సి విభాగం మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య తో పాటు జయశంకర్ జిల్లాకు సంభందించిన 11 మండలాల దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ ఇండ్లు ,రైతు రుణమాఫీ,పెన్షన్లు,క్షేత్ర స్థాయిలో ఉండే పేద ప్రజలకు అందులో దళితులకు న్యాయం జరిగేలా మనం కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశం అనంతరం భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి వారిని దళిత కాంగ్రెస్ పార్టీ 11 మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగిం ది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే జి ఎస్ ఆర్



**భూపాలపల్లి , అక్టోబర్ 18, (జనం సాక్షి)** ం సాయంత్రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని భూపాలపల్లి పట్టణ, రూరల్ మండలంతో పాటు గణపురం మండలంలోని పలు గ్రామాలకు చెందిన మొత్తం 52 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.36 లక్షల విలు ఇవైన చెక్కులను ఎమ్మెల్యే జీఎస్సార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య మన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజాప్ర భుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నిధి ఆపద్బాంధవునిలా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఎన్నో కుటుం బాలకు ఈ ఫండ్ ఆసరాగా నిలుస్తుందని, బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.

### ఘనంగా డాక్టర్ బండ ప్రకాష్ జన్మదిన వేడుకలు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 18, ( జనం సాక్షి ) :**మండల కేంద్రంలోని శివునిపల్లి ప్రాథమికోన్నత పాఠశా లలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్,ఎంఎల్ సి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ భూర్ల శంకర్ ముదిరాజ్ ముఖ్యఅతిధిగా హాజరై కేక్ కట్ చేసి విద్యా ర్థిని,విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బండా ప్రకాష్ ముదిరాజ్ బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతని,పేదల పెన్నిదని, ముదిరాజ్ జాతి సమగ్రాబివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసే కృషివలుడు అని అన్నారు. ఈకార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నూరి వెంకటేశ్వర్లు,పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రధాన కార్యదర్శి కొండ వేణు, ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు పిట్టల అనిల్, సభ్యులు పిట్టల అజయ్, నీల శివ రేవతి అంగన్ వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కార్యకర్తల పార్టీ

## పార్టీ కోసం కష్టపడ్డ వారికి పదవులు:వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**కొత్తగూడ అక్టోబర్ 18 జనంసాక్షి :**ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ వీరేందర్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి కొత్తగూడ మండల అధ్యక్షులుగా నామోజు కృష్ణ , కొత్తగూడ మండల ప్రధాన కార్యదర్శిగా పాకాల స్వామి ని అధికారికంగా నియమించినట్లు తెలిపారు. అట్టి నియామక పత్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తల పార్టీ పార్టీ కోసం కష్టపడిన వారిని అధిష్టానం తప్పక గుర్తు పెట్టుకుంటుంది వారు ఎక్కడ ఉన్నా పదవులు వాటి అంతట అవే వస్తాయి పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నాయకురాలు డాక్టర్ మంత్ర సీతక్క ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడిన తీరును ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటుంది మునుముందు కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజలలో ఎప్పటికప్పుడు మమేకమై వారి కష్టాలను పలు సమస్యలను పట్టించుకున్న నాయకునికి రాబోయే రోజుల్లో ఉన్నతమైన పదవులు వస్తాయని కష్టపడిన వారికి తగు గుర్తింపు ఉంటుందని ప్రతి కార్యకర్త నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేయాలని వజ్జ సారన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కందిమల్ల మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సంపేట, వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించిన రైతులు. -పత్తి అమ్మిన డబ్బులు ఇవ్వాలని రైతులు వేడుకోలు



**చిట్యాల అక్టోబర్ 18( జనంసాక్షి)** కాకతీయ కాటన్ మిల్ యాజమాన్యం తోట ప్రసాద్ పత్తి డబ్బులు ఇవ్వాలని రైతులు రోడ్డుపై బైఠాయిం చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కాకతీయ కాటన్ మిల్లు యాజమాన్యం డబ్బులు ఇవ్వాలని సుమారు 100 మంది రైతులు శాంతియుతంగా రోడ్డుపై ధర్నా చేశారు. అనంతరం రైతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తోట ప్రసాద్ 100 మంది రైతుల వద్ద పత్తి కొనుగోలు చేసి వాయిదా పద్ధతిలో డబ్బులు ఇస్తానని ఇవ్వకుండా దాటవేస్తూ, కొన్ని రోజుల తర్వాత రైతుల ఒత్తిడి మేరకు ప్రామిసరీ నోటు రాసిచ్చారు. ఈ క్రమంలో కాకతీయ కాటన్ మిల్ యాజమాన్యం బ్యాంక్ నుండి లోన్ తీసుకున్నారు. కానీ బ్యాంకుకు డబ్బులు చెల్లించకుండా మభ్యపెట్టడంతో, కొన్ని రోజులు వేచి చూసి, చట్టప్రకారం వేళం వేయడం జరిగింది. కానీ ఈ వేలం సక్రమమైన పద్ధతిలో కాకుండా దొడ్డిదారి లో బ్యాంకు వారు, ఇప్పుడు కొనుక్కున్న యాజమాని కుమ్మక్కై ,అడ్డదారిలో సగం రేటుకే దక్కించుకోవడం జరిగింది. మాకు రావాల్సిన దాదాపు 6 కోట్ల రూపాయలు మాకు ఎవరు డబ్బులు ఇస్తారు. అది తేలే వరకు మిల్లును ఎవరు నడపరాదని, అంతవరకు మిల్లును మూసి ఉంచాలని, మాకు న్యాయం జరిగే వరకు మేము దీక్ష చేస్తామని కూర్చున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రైతులు చేస్తున్న దీక్షకు చేరుకొని మీరు లీగల్ గా వెళ్తే బాగుంటుందని, మీకు న్యాయం జరుగుతుందని సలహా ఇచ్చారు. కానీ లీగల్గా వెళ్తే చాలాకాలం పడుతుంది .ఇప్పటికే ఐదు, ఆరు సంవత్సరాలవుతుంది . అప్పులు ఇచ్చిన రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు అని రైతులు వేడుకోగా, దానికి స్పందించిన ఎస్సై సరే అని ఒప్పుకొని ఇద్దరి యాజమాన్లను తోట ప్రసాద్, బచ్చు భాస్కర్లను పిలిపించి సోమవారం ఇద్దరిని కూర్చోబెట్టి మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఒప్పుకోగా రైతులు శాంతించి దీక్ష విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పబ్బ రవి, ఆకుల రవీందర్, గోపగాని సదానందం, రాయకొమురు, నరసింహారెడ్డి, సాధ రాజు, అల్లం లక్ష్మి, రాజయ్య ,ర్యాఖం భాగ్యమ్మ, అల్లం రామన్న, గౌరిశెట్టి రమణయ్య ,మార్త అశోక్ ,మాచర్ల సంజీవ్ ,చిలుకల సదయ్య, రాజేందర్, గుమ్మడి నరసింహారావు, ఆకుల రవీందర్, అల్లం శ్రీనివాస్, యాదమ్మ పాల్గొన్నారు.

## అక్రమ కాంటాలను అరికట్టాలి



**పరకాల అక్టోబర్ 18 (జనం సాక్షి):-**పరకాల వ్యవసాయ మార్కెట్ పరిధిలోనికి జిన్నింగ్ మిల్లులలో జరుగుతున్న అక్రమ కాంటాలను అరికట్టాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరకెల కిషన్ రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రపట్ల రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలుదారుల నుండి రైతుకు మద్దతు ధర ఇప్పించాలని తేమ శాతం 12 కాకుండా 18శాతం కు కొనుగోలు చేసి రైతుకు నష్టం జరగకుండా చూడాలని, సీసీఐ ద్వారా చేసే కొనుగోలు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో చేపట్టాలని సూచించారు. అనంతరం చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని రైతు సంఘం తరఫున శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు లంకదాసరి అశోక్, నడికూడ మండల అధ్యక్షుడు వాంకే రాజు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ను కలసిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు



**ములుగు బ్యూరో,అక్టోబర్18(జనం సాక్షి ):-**ఇటీవల నూతనంగా ఎన్నికైన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, డిస్టిక్ మేనేజర్ రామ్ పతి,డీఎస్ఓ సయ్యద్ ఫైసల్ హుస్సేనీ లను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి,జనరల్ సెక్రెటరీ సహోదరు రెడ్డి,కోశాధికారి ఎలగందుల మోహన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమరవెల్లి హరినాథ్,ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి,అక్కల రఘుత్తమ్ సంయుక్త కార్యదర్శి దేగల భద్రయ్య మరియు బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్,అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.తదనంతరం డిఎం రాంపతి నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ కు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**పర్వతగిరి, అక్టోబర్ 18,(జనంసాక్షి)**విద్యుదాఘాతం తో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామంలో జరిగింది.స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన రైతు బాల్య కుమారస్వామి సమీపంలోని తన పొలం లో పొలానికి నీరు పారించేందుకు వెల్లగా బోరు వద్ద వైరు తెగిపడడం వల్ల విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు.మృతుడు కుమారస్వామికి ఇద్దరమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారు .మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉప్పలమ్మ కుటుంబానికి ఆర్థికసాయం అందించిన అత్తి కుమారస్వామి



**పర్వతగిరి, అక్టోబర్ 18,(జనంసాక్షి )**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన అత్తి కుమార స్వామి వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అదే విధంగా బలే రాజు గౌడు వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, పట్టాపురం రాజు,జుట్టుకొండ రాజు,నరుకుడు రవి మండల ఎస్సీ సెల్ కన్వీనర్,వల్లందాస్ నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగు కుమారస్వామి,మోడం రమేష్,పట్టాపురం కొమురయ్య,బైరి ఎల్లేష్, జుట్టుకొండ దేవేందర్,బిక్షపతి, వీరయ్య, వేణు, వెంకటేష్ అనిల్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## పారాఒలంపిక్స్ కాంస్య పథకం విజేత దీప్తి జీవంజి కి సన్మానం



**పర్వతగిరి, అక్టోబర్ 18,(జనంసాక్షి )**పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పారఒలంపిక్స్ లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించడంతో ఘనంగా సన్మానం శుక్రవారం రోజు మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు దీప్తి నివాసంలో ఆమెకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని దీప్తిని ఆశ భావం తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరస య్య,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్ బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్,టిఆర్ఎస్ నాయకులు చిన్న పెల్లి దేవేందర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన శివునిపల్లి విద్యార్థినిలు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 18 , (జనం సాక్షి ) :** రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు శివునిపల్లి విద్యార్థినిలు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుసుమ రమేష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 వ తేదీన జనగామ జిల్లాలోని క్రిస్టన్ కళాశాల లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఎంపికలలో జడ్పీ హెచ్ఎస్ శివునిపల్లి పాఠశాలకు చెందిన బాలిక లు మంచిప్రతిభను కనబరిచి,క్రీడా నైపుణ్యంతో రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనారని, ఈ రాష్ట్ర స్థాయికి బి ఇందు 9 వ తరగతి ,జి ప్రసన్న , బానోత్ హర్షవర్ధిని 8 వ తరగతి, జి అంకిత 7 వ తరగతి విద్యార్థినిలు ఎంపికైనట్లు తెలిపారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 19, 20వ తేదీలలో వరంగల్ జిల్లాలో ని ఏనుమాముల మార్కెట్ వద్ద గల ఇన్ఫాంట్ జీసస్ పాఠశాలలో జరుగుతాయని పాఠశాల (ఫిజికల్ డైరెక్టర్)వ్యాయామదర్శకుడు కొండ రవి తెలిపారు .ఈరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ జ్యోతి, పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్, ఇతర సభ్యులు అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను నైపుణ్యాన్ని కన బరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీలను జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ భగత్,పాఠశాల ఉపాధ్యా య బృందం,గ్రామ పెద్దలు అభినందించారు.

## పార్టీకి చేసిన కృషి ఫలితమే మార్కెట్ చైర్ పర్సన్ పదవి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 18, ( జనం సాక్షి ) :**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలు కుంట్ల శిరీష్ రెడ్డి, ఆయన సతీమణి జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన కృషి ఫలితంగానే స్టేషన్ ఘన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డికి పదవి రావడం జరిగిందని కాంగ్రెస్ సీనియ ర్ నాయకులు చెప్పుకుంటున్నారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,ఆయన సతీ మణి జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని అన్ని విధాల బలోపేతం చేస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గం ఇంచార్జ్ , ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఎన్నికల్లో ఎంతో కష్టపడ్డారని,ఆ తర్వాత ఎంపీ ఎన్నికల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం ఎంతగానో కృషి చేశారు. గతంలో లావణ్య శిరీష్ రెడ్డి కాంగ్రెస్ బీఫామ్ పై ఎంపీటీసీగా పోటీచేయడం జరిగిం ది. వారు చేసిన కృషి ఫలితంగా ప్రభుత్వం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గుర్తించి జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డికి మార్కెట్ చైర్మన్ గా అవకాశంకల్పించడం జరిగిం దని, వారు చేసిన సేవలకు మార్కెట్ చైర్మన్ గా నియ మించడం కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని ఇదే ఉదాహరణ అని కాంగ్రెస్ నాయకులు అన్నారు.

## వ్యవసాయ భూములను ప్లాట్లు చేసి అమ్మరాదు మందమర్రి ఎమ్మార్వో సతీష్




**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** మందమర్రి మండలంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ 20వ వార్డులో వ్యవసాయ భూమిని మేకల పద్మ ప్లాట్లు చేసి అమ్ముతున్నారని సమాచారం మేరకు ప్లాట్ లోకి వచ్చినట్లు ఎమ్మార్వో సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ వ్యవసాయ భూములలో చేపట్టిన నిర్మాణాలు వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో జెసిబి తో తొలగిస్తామని వారిని హెచ్చరించారు. వ్యవసాయ భూమిని వ్యవసాయానికి వినియోగించుకోవాలని, ప్లాట్లు చేసి అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసైన్డింగ్ భూములను ప్లాట్లు చేసే అమ్మ రాదని హెచ్చరించారు. వ్యవసాయ భూములో ఇల్లు నిర్మించుకొని ఉన్నవారికి రెండు రోజులు టైం ఇచ్చినట్లు ఎమ్మార్వో తెలిపారు. రెండు రోజులలో నిర్మించుకున్న ఇళ్లను తీసివేయాలని లేని పక్షంలో సోమవారం వాటిని తొలగించడం జరుగుతుందని అన్నారు. ఎం.ఆర్.ఓ. వెంట మున్సిపల్ కమిషనర్ ఎన్. మురళీకృష్ణ, ఆర్ ఐ గణేష్, ఎం సి కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ మోహన్, కౌన్సిలర్ పార్వతి విజయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చీరల పంపిణీపై ఏపీఎంతో మహిళల వాగ్వాదం



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రం లో శుక్రవారం చీరల పంపిణీలో ఐకేపీ ఏపీఎంతో స్వయం సహాయక సంఘాల మహిళలు వాగ్వాదానికి దిగారు. గురువారం సాయంత్రం శుక్రవారం రోజు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి చేతుల మీదుగా చీరల పంపిణీ ఉందని అందరు హాజరు కావాలని చెప్పారని మధ్యాహ్నం అయినా చీరల ప్రస్తావన తేవడం లేదని మహిళలు అగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే 11 గంటలకు నెన్నెల రావాల్సి ఉన్నప్పటికీ వివిధ కార్యక్రమాల వల్ల 12 న్నర వచ్చారని, మెడికల్ షాపు, వ్యవసాయ పనిముట్ల షాపు, తెలంగాణ తెలుగు రుచుల షాపులను ప్రారంభించి చీరల పంపిణీ వద్ద ఆగకుండా వెళ్లిపోవడంతో మమ్మల్ని ఎందుకు రమ్మన్నారు అని ఆగ్రహం వ్యక్తం చేసి ఏపీఎం విజయలక్ష్మితో వాగ్వాదానికి దిగారు. పొద్దున వచ్చామని, ఎండలో పడిగాపులు పడితే మమ్మల్ని పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఏపీఎం విజయలక్ష్మి మీకు ఇష్టం ఉంటే చీరలు తీసుకోండి లేకుంటే లేదు అని చెప్పడంతో మహిళలు చాలా మంది వరకు చీరలు తీసుకోకుండానే వెనుదిరిగి పోయారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవంనికి బయలుదేరిన గౌడన్నలు



**పెద్దవంగర అక్టోబర్ 18(జనం సాక్షి )**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మండల నుండి హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి తరలి వెళ్లిన గౌడ్ అన్నలు మండల అధ్యక్షుడు అనపురం రవి పచ్చ జెండా ఊపి ప్రారంభించిన.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కొయ్యడి యాకన్న,అయోధ్య సంపత్,ప్రభాకర్ ,బెల్లంకొండ సోమయ్య, రాజు, బండి లచ్చయ్య, మల్లేష్ ,యాకయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బస్సు యాత్ర



**నేరడిగొండ అక్టోబర్18(జనంసాక్షి)**:ఎస్సి వర్గీకరణతో మాల కులాలకు జరుగుతున్న కుట్రాన్ని వ్యతిరేకిస్తున్నామని మండల ఎస్సి మాల ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ స్వామి అన్నారు.శుక్రవారం రోజున ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి బస్సు యాత్ర మండల ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ స్వామి నాయకత్వంలో బస్సు యాత్రికులకు స్వాగతం పలికిడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా నవంబర్ 24న హైదరాబాద్ లో జరిగే బారి బహిరంగ సభను జయప్రదం చేయటంతో పాటు మాలల కు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను గ్రామాలలో చర్చపెట్టి ప్రజలకు వివరించాలని,ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య పిలుపు మేరకు విజయవంతం చేయాలని కోరారు.ఈ బస్సు యాత్రలో ఆదిలాబాద్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రమేష్ కొక్కుల మేకల మల్లన్న మండల నాయకులు అడెల్లు మద్దెల నారాయణస్వామి కుర్మే రాజేశ్వర్ చిప్పరి విశాల్ నవీన్ లక్ష్మణ్ ఎల్క రాజు వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి చెన్నయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంటరాని కులాల అన్నింటినీ బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ ఒకచోట చేర్చి షెడ్యూల్డు కులాలుగా ఉండి ఐక్యంగా హక్కులు సాదించుకుంటూ కుల నిర్మూలన దిశగా పయనించాలని కోరుకుంటే మా సోదరుడు మంద కృష్ణ మాదిగ మనువాదుల సంకనెక్కి మనుధర్మ శాస్త్రం ప్రకారం మళ్ళీ మేము కులాలుగా విడిపోతామని పోరాటం చేస్తూనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బుద్ధుడి మార్గంలో నడిచే మాలలనే మనువాదులని అంటున్నాడని చెన్నయ్య విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వర్గీకరపై ఉన్న ఆసక్తి తొందర,మీ మేనిఫెస్టోలో పెట్టిన దళిత డిక్లరేషన్, సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుపై ఎందుకు లేదని, ముఖ్యమంత్రి మాలలపై విడనాడాలని చెన్నయ్య పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు శ్రీనివాస్ నగర్ లోనీ సింగరేణి గవర్నమెంట్ కు హ్యాండోవర్ చేసిన ల్యాండ్ లో గతంలో షెడ్డు ఉండగా, ఆ షెడ్డును కాలనీవాసులు తీసివేశారు. మళ్లీ నిర్మాణం అనంతరం, ఆ నిర్మాణం వద్దకు వెళ్లి నిర్మాణం చేపట్ట రాదని కాలనీవాసులతో మాట్లాడగా, దుర్గా నవరాత్రులు పూర్తయిన వెంటనే షెడ్యూల్లో తొలగిస్తామని తెలిపినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. గురువారం అదనంగా కొన్ని రేల్స్ తీసుకొచ్చి షెడ్ ముందు స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం చేసినట్లు నసమాచారం రావడంతో మున్సిపల్ సిబ్బందిని పంపించి ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదని వారినీ కోరినట్లు తెలిపారు. కాలనీవాసులు మున్సిపల్ కార్యాలయానికి పెట్రోల్ డబ్బాలతో వచ్చి షెడ్ తీసివేయరాదని, షెడ్డు తీసేసినట్లయితే పెట్రోల్ పోసుకుంటామని కార్యాలయం సమీపంలో భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. గత మూడు నెలల క్రితమే ఆ ప్రాంతంలో చెట్లు నాటడానికి, ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ భూములు ఎవరైనా ఆక్రమించిన ప్రభుత్వ అధికారులకు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కడెం: అక్టోబర్ 18(జనం సాక్షి)** కడెం మండలంలోని పెద్దూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం రోజున వారి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు.రైతులు తమ ప్రతి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దే అమ్మాలని సూచించారు.వరి గ్రేడ్ –ఏ క్వింటల్ కు రూపాయి 2320,సాధారణ వరి క్వింటల్ కు 2300 రూపాయాల ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులెవరు దళారులను నమ్మకూడదని, ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే తమ పంటల అమ్మకాలను చేపట్టాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కే.జీ.బి.వి ఉద్యోగాల భర్తీకి అభ్యర్థుల ధృపత్రాల పరిశీలన



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి)**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని పలు మండలాల్లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయాలు( కేజీబీవీ) ల్లో గల వివిధ ఉపాధ్యాయ ఖాళీల ఉద్యో గుల భర్తీకి సంబంధించి శుక్రవారం విద్యాశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. శుక్రవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అభ్యర్థులకు సంబంధించిన ధ్రువపత్రాలను విద్యాశాఖ అధికారులు పరిశీలించారు. 1 నిష్పత్తి 3 రేషియోలో అభ్యర్థులను ఉద్యోగాలకు పిలిచారు. పరిశీలన అధికారులుగా హనుమంతరావు, శివ చరణ్, శ్రీనివాసులు వ్యవహరించారు. పిజిసిఆర్టి రసాయన శాస్త్రంలో 6, భౌతిశాస్త్రం 5, గణితం 11, ఆంగ్లం 8, వాణిజశాస్త్రం 4, వృక్ష శాస్త్రం 3, సాంఘిక శాస్త్రం 13, నర్సింగ్ 12 ఖాళీ పోస్టులకు సంబంధించి అభ్యర్థులను ధ్రువ పత్రల పరిశీలనకు పిలిచారు. అలాగే సిఆర్టి లో సామాన్య శాస్త్రం10, గణితం 10, ఆంగ్లం 9, హిందీ 11, తెలుగు 7 బోధన అధ్యాపకుల ఖాకీలకు సంబంధించి ధ్రువపత్రాల పరిశీల న పూర్తి చేశారు. త్వరలోనే ఉద్యోగులకు సంబంధించిన ఎంపిక జాబితా ప్రకటిస్తున్నట్లు విద్యా శాఖ పరిశీలన అధికారులు తెలిపారు.

## వెంకటాపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ జిల్లా ఎస్పీ శబరిష్ ఐ. పి. ఎస్



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 18 (జనం సాక్షి ):–** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శబరిష్ ఐ పి ఎస్ తనిఖీ చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం లో ఉన్నందుకు ప్రజల భద్రత పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ లో గల రికార్డ్స్ ని పరిశీలించి, పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపురం పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు చతీష్ ఘడ్,బోర్డర్ తో అంతరాష్ట్ర సరిహద్దులు కలిగి ఉన్నదని అన్నారు. గంజాయి రవాణాపై ఎక్కువగా దృష్టి సారించాలని తెలిపారు. బాదిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించి వారికి వెంటనే రసీదు పత్రం అందించాలని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క ఆయుధ సామాగ్రిని వారి యొక్క నైపుణ్యాన్ని తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ బండారి కుమార్, ఎస్సై కే తిరుపతిరావు, ట్రైనింగ్ ఎస్సై ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమిటీల పేరుతో ఎస్సీ వర్గీకరణ కాలయాపన

### మాదిగల ను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారు:ఎం ఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ సాగర్ మాదిగ



**కొత్తగూడ అక్టోబర్ 18 జనంసాక్షి:** ఎస్సీ వర్గీకరణ కొరకు మందకృష్ణ మాదిగ నేత్రుత్వం లోని ఎంఆర్పిఎస్ వివిధ రూపాల్లో చేసిన పోరాటల కారణం గా అంతిమంగా దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు వర్గీకరణ జరపాలంటూ తీర్పు ఇచ్చినప్పటికి నేటికీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ దిశగా చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అని మహాజన సోషలిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తీగల ప్రేమ్ సాగర్ మాదిగ ధ్వజమెత్తారు.శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రం లో ప్రేమ్ సాగర్ మాదిగ విలేఖరులతో మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అప్పటి టిడిపి ప్రభుత్వం దేశం లోనే మొట్టమొదటి సారిగా ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ అవకాశలను కల్పించిందని, దీనిని జీర్ణించుకోలేని ఆనాటి కాంగ్రెస్ పార్టీ పెద్దలు కొందరు తమ రాజకీయ లబ్ది కొరకు పార్టీ లోని మాలలను ఉసిగొల్పి కోర్ట్ ద్వారా స్టే ఆర్డర్ తో వర్గీకరణ అడ్డుకొని మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తోందని ఆరోపించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించినప్పటికి కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ జరపకుండా ఆపార్టీ ని ఏ శక్తులు అడ్డుకుంటున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి విడనాడి ఎస్సీ వర్గీకరణ పై తమ విధానమేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ సాధించడం కొరకు రాష్ట్ర వ్యాప్తం గా ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ అనుభంద సంఘాల నేతృత్వం లో నవంబర్ 4 నుండి 14 వరకు రాష్ట్ర వ్యాప్తం గా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో మాదిగల ధర్మ యుద్ధ దీక్షలు చేపట్టడం జరుగు తుందని, అలాగే తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు నవంబర్ 16 నుండి డిసెంబర్ 20 వరకు తెలంగాణ వ్యాప్తం గా దండోరా ధర్మ యుద్ధ రథ యాత్ర చేపట్టానున్నామని ఈ యాత్ర సూర్యాపేట జిల్లా కోదాడ లో ప్రారంభమై అన్ని జిల్లా కేంద్రాలు నియోజకవర్గాల గుండా డిసెంబర్ 21 న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో భారీ ప్రదర్శన భారీ బహిరంగ సభ ను నిర్వహించడం జరుతుందని అన్నారు.

# పిసా గ్రామ సభ ద్వారా నే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరగాలి

### తాహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన..జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



**నూగురు వెంకటాపురం అక్టోబర్ 18(జనం సాక్షి ):–**ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వాలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పిసా గ్రామసభ తీర్మానంతో జరపాలని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి డిమాండ్ చేశారు,శుక్రవారం నాడు వెంకటాపురం మండల తాసిల్దార్ లక్ష్మి రాజయ్యకి గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పిసా గ్రామ సభలు ఏజెన్సీ గ్రామాలలో పూర్తిస్థాయిలో జరపాలని ,పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగాలని మెమొరాండం ఇవ్వడం జరిగింది,అనంతరం పూనెం సాయి తాహిసీల్దార్ కి వివరిస్తూ.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైన పద్ధతి కాదని,రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్ (342) ప్రకారంగా 1/70 చట్టాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పిసా గ్రామ సభలకే ఉంటుందని, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కీలక పాత్ర పిసా గ్రామసభలకే ఉంటుందని ఆయన అన్నారు.అధికార యంత్రాంగం కూడా ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోకుండా వ్యవరిస్తున్నారని వాపోయారు.ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పని చేయడం సరైన పద్ధతి కాదనీ ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళలని కోరారు ,ఏజెన్సీ ప్రాంతంలో 33 జీవో లో కలిగిన మార్పులు పెసా చట్టానికి అనుగుణంగా మార్చాలని పూనెం సాయి డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యత ఆదివాసి కుటుంబాలకి ఇవ్వాలని అన్నారు,గత ప్రభుత్వ డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఏ ఒక్క ఆదివాసి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు.అదే తప్పు చెయ్యకుండా పీసా గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొన్నారు.

## నెన్నెల మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో బిజీ



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి )**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సుడిగాలి పర్యటనలో పలు ప్రారం భోత్సవాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నెన్నెల మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరు అయిన మెడికల్ షాపు, అగ్రికల్చర్ ఇంప్లిమెంటేషన్ షాపు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు, ఐకేపీ ఆధ్వర్యంలో పీఎంఎఫ్ఎంఈ పథకం కింద మంజూరైన తెలంగాణ తెలుగు రుచులు షాపును ప్రారంభించారు. అనంతరం ఘనపూర్ ప్రాథమికోన్నత పాఠశాల కౌంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. చిత్తపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అవడం గ్రామంలో నాలుగు లక్షల ఎస్డీఎఫ్ నిధులతో సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేశారు. అయన వెంట జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్డీఓ కిషన్, తాండూర్ సీఐ కుమారస్వామి, ఎస్సై కే ప్రసాద్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ మురళి మనోహర్, ఎంపీడీఓ దేవేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ ఫణి విక్రమ్, భాను, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, మాజీ ఎంపీపీ తారాచంద్, నాయకులు తోట శ్రీనివాస్, మల్లగౌడ్, శంకరయ్య, చంద్రయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కొమ్మూరికి కృతజ్ఞతలు



**బచ్చన్నపేట ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండల కేంద్రం నుండి ఎద్దు గూడెం వరకు బీటి రోడ్డు కావాలని జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డిని అడగగానే సాంక్షన్ చేస్తానని హామీ ఇచ్చినందుకు ఎద్దుగూడెం నివాసులు .బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి హైదరబాద్ లోని తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి , ఎద్దు హరీష్ ఎద్దు యాదగిరి వెంకటేష్ పుల్లయ్య విగ్నేశ్వర్ మహేందర్ రవీందర్ మహేష్ , తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేయాలి

మల్హార్, అక్టోబర్ 18(జనంసాక్షి) తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య శుక్రవారం హైదరాబాద్ లోని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను తన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం విజయగి సమ్మయ్య మాట్లాడుచు బిసి కుల గణన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు ఎక్కువ సీట్లు ఇచ్చే విదంగా కృషి చేయాలని కోరారు. ఓబిసి పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేవూరి పర్యటన



**పరకాల అక్టోబర్ 18 (జనం సాక్షి):–**రకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నియోజకవర్గంలో నేడు శనివారం రోజున పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు సంగేం మండలం మరియు 17వ డివిజన్లోని కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం సంగం మండలంలోని రైతు వేదిక లో పంపిణీ చేయనున్నారు. ఉదయం 11 గంటలకు సంగేమ్ మండలం చింతలపల్లి సొసైటీలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు గీసుకొండ మండలం నర్సంపేట రోడ్డు సొసైటీ నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం మండలంలోని కోన యామాకుల గ్రామ రైతు వేదిక నందు మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపడతారు. మధ్యాహ్నం మూడు గంటలకు పరకాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ అధికారులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వ భూములను పరిశీలిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని ఆత్మకూర్, దామెర ,పరకాల, పట్టణ పరిధిలోని కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ మరియు సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల కు చెక్కుల పంపిణీ చేస్తారు. అనంతరం పరకాల మున్సిపల్ ఇంజనీరింగ్ పబ్లిక్ అండ్ హెల్త్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు.

## కాటారం మండలంలో ఊపందుకున్న ఎల్ ఆర్ ఎస్ సర్వే

### హాజరైన డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీ వీరభద్రయ్య

### ఎండను సైతం లెక్కచేయకుండా సర్వే చేస్తున్న సిబ్బంది



**కాటారం అక్టోబర్ 17 జనం సాక్షి** కాటారం మండలంలో నిర్వహిస్తున్న %ూ=ూ% సర్వేను పర్యవేక్షించి సూచనలు జారీ చేసినారు. కాటారం మండల కేంద్రంలో సర్వే టీం తిరిగి భూమి యొక్క కొలతలు వేసి యజమానిని భూమియందు ఫోటో దింపి దానికి సంబంధించిన కొలతలు ఇంటి యజమాని ప్రభుత్వానికి డబ్బులు ఇంత చెల్లించాలి అని చెప్పి సర్వేను చేస్తున్నారు మండల కేంద్రంలో భూమి ధరలు అధికంగా ఉండటం వలన భూమి రక్షణ కొరకు ఎల్ఆర్ఎస్ ను ప్రజలు డబ్బు చెల్లించేందుకు ముందుకు వస్తున్నా రూ భవిష్యత్తులో పిల్లల గాని కుటుంబం గానీ ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలని చూస్తున్నారు సర్వేలో మండల పంచాయతీ అధికారి పి వీరాస్వామి గారు, ఇరిగేషన్ రాజేశం , రెవిన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు షకీర్ ఖాన్, నాగరాజు రాజశేఖర్, సురేష్, నవ్య శ్రీ, జోష్ణ , లక్ష్మి, గంగాధర్, కుమారస్వామి, ప్రవీణ్ పాల్గొనడం జరిగినది

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పెద్దవంగర అక్టోబర్ 18(జనం సాక్షి )** అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మంజూరైన 24,02,784 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తొర్రూర్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు,రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కృషి చేస్తున్నారని, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు, నిరుపేదలు ఆసుపత్రిలో ఆపద కాలంలో ఖర్చుపెట్టిన సొమ్మును ముఖ్యమంత్రి దయంత హృదయంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తిరిగి చలిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైనరాటి సెల్ జానీ, వెంకన్న, సోసల్ మీడియా కోఆర్డినేటర్ సమ్మయ్య, రవి, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

